....ఈ వారపు పెద్దగాథ....

# కూర్మారావు చేసిన మోసం

'రావు'

ఈ మధ్యనే నాకు రాఘవరావుగారి పరిచయం కలిగింది, నేను మా బంధువులని చూడడానికి ఆరోక్కణం వెళ్ళినప్పుడు. ఆయన బస మా వాళ్ళింటికి సమీపంలోనే వుంది. మా పిన్తల్లి కొడుకు ఆయన్ని నాకు పరిచయం చేశాడు. ఆయన గత యుద్ధంలోనే కాకుండా 1914 లో జరిగిన యుద్ధంలో కూడా మిత్రమండలివారికి మితిలేని సాహాయ్యం చేశాడు. తత్ఫలితంగా ఆరోక్కణం చుట్టుపట్ల కొంత భూమిని సంపాదించి, ఒక కుటీరం వేసుకుని కాలం గడుపుతున్నాడు. ఈ రెండో యుద్ధంలో కూడా మొదట కొంత పని చేశాడు కాని గుండుదెబ్బ తగిలి కాలు స్వాధీనం కాకపోవడంచేత అచిర కాలంలోనే యిల్లు చేరుకున్నాడాయన. వయస్సుకూడా అరవై దాటింది. అందుచేత యిల్లు కదలకుండా కాలంగడుపుతున్నాడు. ఆయన ప్రభుభక్తికి సంతోషించి దొరతనంవారు, తగిన యోగ్యత లేకపోయినా, ఆయనకొడుకు బాబూరావుకి అక్కడే మిలిటరీ స్టోర్సులో వుద్యోగం యిచ్చారు.

పరిచయం కలిగాక, నన్ను తరుచుగా తమ యింటికి వస్తూ, పోతూ వుండమని రాఘవరావు ప్రాధేయపడ్డాడు. ఏమంటే-ఆయనా, కాలక్షేపానికి యిల్లు కదలలేదు. వాళ్ళింటికి వచ్చి, ఆయన చెప్పే లోకాభిరామాయణాన్ని, ఆయన యుద్ధంలో చేసిన ఘనకృత్యాల్ని ఓపికతో వినేవాళ్లూ లేరు. మొదట్లో నేను మొగమాటానికి ఆయన చెప్తూవున్నంతసేపూ శ్రద్ధగా వింటున్నట్టు నటించాను. నేను తనకు తగిన వ్యక్తినంటూ ఆయన బాగా అర్థంచేసుకున్నాడు. 'నాయనా! చూడూ; నువ్వు కుర్రవాడవయినా బుద్ధిమంతుడివి! ఈ కాలం కుర్రకారులోనివాడవు కావు. తరుచుగా వస్తూ, పోతూవుండు నాయనా! నాలాంటి ఘటాన్ని గౌరవంతో చూసేవాడు నువ్వుతప్ప మరొకరు కనబడ్డం లేదు' అని ప్రాధేయపడ్డాడు.

వాళ్ళింటికి తరుచు వెళ్ళడానికి ఒకవిధంలో యిష్టంలేకపోయినా, ఒక విధంలో చాలా యిష్టపడేవాడిని. కారణం, ఆయన ప్రసంగంకన్నా, ఆయన కుమార్తె ఇచ్చే టీ, అంతకంటే ఎక్కువ ఆమె అందమూ, ఆమె చూపులూ ఒకదానికంటె ఒకటి మధురాతి మధురంగా వుండడమే.

ఇందిర పదహారేళ్ళ-నవనాగరికత మూర్తీభవించిన అందగత్తె, విద్యావతి, ఆరోక్కణం హైస్కూల్లోనే స్కూలుఫైనలు చదివి గత సంవత్సరమే ప్యాసయింది. కూతుర్ని ఒంటరిగా విడవలేక కాబోలు రాఘవరావు ఆమెను ఏవూళ్ళోనూ కాలేజీ చదువుకి ప్రవేశపెట్టడంలేదు.

వాళ్ళింటికి వెళ్ళడంమూలాన ఆమెకూ, నాకూ కొంత పరిచయం ఏర్పడింది. పట్నంనుంచి వచ్చేటప్పుడు మంచి మంచి నవలలు ఇంగ్లీషువీ, తెలుగువీ చదువుకోడానికి తేవాలటూ అడిగేది. నేను విశ్వప్రయత్నం చేసైనా ఆమెకు కావలసిన వాటిని ఇస్తూవుండేవాడిని. నేను వాళ్ళ యింటికి వెళ్ళేటప్పుడల్లా ఆమె మందహాసంతో స్వాగతమిస్తూ, మధురమైన టీని ఇచ్చేది. దాన్ని అమృతప్రాయంగా స్వీకరించేవాడిని. అప్పుడప్పుడామె తండ్రితోపాటు నాతో సంభాషణలోకూడా పాల్గొనేది. అప్పుడామె చూపుల్లో ప్రేమ తొణికిసలాడడం నేను గమనించాను.

## ౨

నేను స్టేషనులో దిగి రిఫ్రెష్‌మెంటురూములో కాఫీ తీసుకుని మావాళ్ళింటివైపు బయలుదేరాను. ఈసారి ఊరిమధ్యనుంచి కాకుండా ప్రక్కగా వున్న రోడ్డుమీంచి దారితీశాను. నేను అలా

వెళ్తూవుండగా ఇందిర ఒక యువకుడితో సంభాషిస్తూ షికారుగా వస్తూవుండడం కనబడింది. నేను చాలాసార్లు వారింటికి వెళ్ళానుగాని యెప్పుడూ యీ వ్యక్తి నా కంటపడలేదు. నేను కొంచెం ఆశ్చర్యంతోనే వాళ్ళవైపు చూశాను. ఇందిర కొంచెం దిగులుపడి నా దగ్గరకు వచ్చి 'థాంక్స్! మీరు యీ రోజు వస్తారనే అనుకుంటున్నాను నాన్నగారూ, నేననుకున్నా. అయినా నిమిషాల్లోనే మిమ్మల్ని కలుసుకుంటాను' అన్నది.

'సరే' అంటూ నేను ఏమీ ఎరగనివానివలె పోబోతూవుండగా ఆమె 'ఒక సంగతి. అతణ్ణి మీ కెరగరనుకుంటాను. అతను మా అన్నయ్య స్నేహితుడు కూర్మారావు. పట్నంలో ఒక కంపెనీ మేనేజరు' అంది.

'సరే బాగుంది'

'ఒక మనవి. అతనితో కలిసి యిలా వస్తున్నట్లుగాని, అతనితో మాట్లాడుతున్నట్లుగాని మా నాన్నగారికి తెలియనీయవద్దని ప్రార్థన.'

ఆ మాటకి నేను ఏమీ జవాబు చెప్పకుండా నా దారిని పోయాను. మరో అరగంటకి నేను రాఘవరావుగారి యింట్లో ఇష్టాగోష్ఠిలో మునిగి వున్నాను. ఇందిరమాత్రం ఆనాడు మా గోష్ఠిలోకి రాలేదు.

ఏదో తప్పుచేసినదానివలె యింటో యేవేవో పనులుచేస్తున్నట్టు నటిస్తూ లోపలే వుండిపోయింది.

రాఘవరావు లోకాభిరామాయణం వింటున్నానేగాని నా మనస్సు ఆలోచనలో పడింది. ఇందిర సంగతి చెపుదామా, వద్దా అనే సందిగ్ధావస్థలో కొట్టుకుంటున్నాది మనస్సు. 'పాపం! అమాయకురాలు, చెప్పవద్దంటూ బతిమాలుకున్నాది. ఆ అమ్మాయి మనస్సు కష్టపెట్టకూడదు' అని మొదట తోచింది. కాని వెంటనే 'యిలాంటి విషయాల్లో వుపేక్షించకూడదు. ఆమె నాకు ప్రేమైక నిలయం! నన్ను ఆమెకూడా ప్రేమిస్తున్నాది. ఇలాంటి సందర్భంలో మొదటే జాగ్రత్తపడక పోతే ప్రమాదం' అని అభిప్రాయం కలిగింది. 'ఇంతకీ ఆమె మంచిదే. ఆ మోసగాడెవడో, ఆ అమ్మాయిని నిష్కారణంగా నాశనం చెయ్యడానికి చూస్తున్నాడు' అని నిశ్చయించుకుని ఆ విషయం సూచా, వాచా తెలియచెయ్యడానికి పూనుకున్నాను.

నేను : కూర్మారావు అనే అబ్బాయిని తమ రెరుగుదురా ?

ఆయన : ఆఁ! ఎరుగుదును కొంత. వాడు మా వాజమ్మతోకూడా అప్పుడప్పుడు వస్తూవుంటాడు. పట్నంలో ఏదో కంపెనీలో పనిట!

నేను : ఆ! హా! అలాగా!

ఆయన : వాళ్ళవాలకం నాకేమీ కిట్టలేదు. మావాడు శుద్ధ అయోగ్యుడు! నా ముఖంచూచి అధికారులు వాడికి వుద్యోగం యిచ్చారు. కాని వాడు దాన్ని నిలుపుకుంటాడని నే ననుకోను; జైల్లోకూడా పడతాడేమోనని నా భయం!

నేను : అదేమిటి, అలాగంటున్నారు ?

ఆయన : బాబూ! నీదగ్గర దాచడమెందుకూ? వాడు స్టోర్సులోని గొప్పగొప్ప మందులూ, యంత్రాలపనిముట్లూ, యంత్రభాగాలూ అవీ తీసుకువచ్చి యిక్కడ చేరుస్తూవుంటాడు. ఈ గాడిద వచ్చి వాటిని పట్నంలో అమ్మి, మూడువంతులు తాను తిని, ఒక వంతు మావాడి మొగాన కొడతాడు. ఇలాగ యీ వ్యాపారం ఆరు నెలల నుంచీ జరుగుతున్నాది. ఎంతచెప్పినా మా వాడికి బుద్ధి లేకుండావుంది.

నేను : ఈ వ్యవహారమంతా యిందిరకు తెలుసా ?

ఆయన : తెలుసునని నే ననుకోను. ఇది మిక్కిలి రహస్యం! నేనే ఎలాగో కనిపెట్టి మావాడికి నయానా, భయానా చెప్పినాను.

నేను : మరేమీ లేదు, గంటకిందట ఆ కూర్మారావు కనబడ్డాడు రోడ్డుమీద. ఆ అబ్బాయి మాత్రం కనబడడంలేదు; కాని మీ అమ్మాయి అతనితో యిష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, అతనితో వెళ్ళడం గమనించాను. పాపం! ఇందిర అమాయకురాలు! వీడు ఆ అమ్మాయిని మోసంచెయ్యడానికి ప్రయత్నిస్తూ వున్నట్టువుంది.

ఆయన: అలాగా! వాణ్ని యింటికి చేర్చవద్దంటూ నేను మొదటే మా దద్దమ్మతో చెప్పాను. ఈసారివస్తే తగినట్లు బుద్ధిచెప్పి పంపిస్తాను. నువ్వు యీ సంగతి తెలిపినందుకు చాలా సంతోషం! తగిన జాగ్రత్త తీసుకోకపోతే ప్రమాదిస్తుంది!

## 3

ఆ తరువాత నేను తరుచుగా ఆరోక్షణం వెళ్ళినా రాఘవరావుగారి యింటికి వెళ్ళడం తగ్గించాను. వెళ్ళినప్పుడు కొంచెంసేపు ఆయనతో ప్రసంగించి వచ్చేవాడిని. ఇందిర ముఖంలో వెనకటి ప్రసన్నభావం లేనట్లు ఆమె యెంత కప్పిపుచ్చినా గ్రహించగలిగాను. దాన్నిబట్టి ఆమె

నాకూ, రాఘవరావుగారికీ ఆనాడు జరిగిన సంభాషణ బాగా విని ఉంటాలని అనుకున్నాను.

తర్వాత రెండు వారాలు దాటేదాకా నాకు ఇల్లు కదలడానికి అవకాశం లేకపోయింది. ఆ రోజు ముందుగానే పనులన్నీ ముగించుకుని పట్నం విడిచి ఆర్కోణానికి బయలుదేరాను. రైలు దిగి, దిగడంతోటే ఎదటి ప్లాట్‌ఫారమ్మీద పట్నానికి వెళ్ళే బండీకోసం నిరీక్షిస్తూ సూటుకేసులతో కూడా ప్రయాణ సన్నద్ధులయిన కూర్మారావూ, ఇందిరా కనబడ్డారు.

నేను చాలా ఆశ్చర్యపడ్డాను, యీ సాహసానికి!

ఇందిర వక సూటుకేసుమీద కూచునివుంది. కూర్మారావు సిగరెట్టు కాలుస్తూ ప్లాట్‌ఫారమీద ఈ చివరనుంచి ఆ చివరకి పచారు చేస్తున్నాడు.

నేను ఇందిరను సమీపించి 'ఎక్కడికి ప్రయాణం?' అని అడిగాను.

'పట్నానికి పార్కు ఫెయిరూ, ఎగ్జిబిషనూ చూడడానికి వెళుతున్నాను, అతని సాయాన. మా అన్నయ్య అవడిలో మమ్మల్ని కలుసుకుంటానన్నాడు' అందామె.

ఇందులో కొంత రహస్యం వుందని నేను నిశ్చయించాను. నే నూరుకోక 'ఇందిరా! నిన్ను ప్రశ్నించడానికి నాకు అధికారము లేకపోయినా అడుగుతున్నాను నీ శ్రేయస్సు కోరి. నిజంగా నువ్వు ఎగ్జిబిషను చూడడానికే వెళ్ళితే యీ సూటుకేసూ. అవీ యెందుకూ? నీ కీతని సాయమెందుకూ?' అని అడిగాను.

ఇందిర కొంత ధైర్యంగానే జవాబిచ్చింది: 'అతనికి నామీద ఎక్కువ ప్రేమవుందని గ్రహించాను. అతనిమాటకు వ్యతిరేకంగా నడుచుకోలేను. దీనికి మా అన్నయ్య ఆమోదించేడు. రెండుమూడు రోజుల్లో మీకూ శుభలేఖ వస్తుంది' అంటూ.

వ్యవహారం చాలాదూరకూ ముదిరిందని అనుకుంటూ, మరేమీ మాటాడక గబగబా వెళ్ళి నేనూ సెంట్రలుకి ఒక సెకెండుక్లాసు టిక్కెట్టు కొనుక్కొని మళ్ళీ అక్కడికి వచ్చాను. నేను వచ్చేసరికి కూర్మారావు రెండు సూటుకేసులూ తెరిచి, రెండిట్లోనూ వస్తువులు సర్దుకూవున్నాడు. అతను వేగంగా తనపని ముగించి యిందిరతో 'పట్నం వెళ్ళేవరకూ మనం వేరేవేరే పెట్టెల్లో ప్రయాణం చెయ్యడం మంచిది, కొన్ని కారణాలనిబట్టి' అని తన సూటుకేసుమాత్రం చేతికి తీసుకున్నాడు. ఇంతలో బండి వచ్చింది. వాళ్ళిద్దరూ వేర్వేరు పెట్టెల్లో ఎక్కారు. నేను ప్లాట్‌ఫారమ్మీద యిటూ అటూ తిరుగుతూ బండీ కదిలేముందు ఇందిర వున్న బోగీలోనే ఎక్కి ఆమెకు ఎదురుగా ఉన్న ఖాళీసీటులో కూర్చున్నాను.

౨


బండీ కదిలింది.

మేమున్న పెట్టెలో మాతో కలిపి నలుగురంటే నలుగురే ప్రయాణీకులు. తక్కిన వాళ్ళిద్దరూ మరోవేపు కూర్చుని పేపరు చదువుకొంటూ దేశపరిస్థితుల్ని విమర్శించుకుంటూ వాళ్ళ ప్రపంచంలో మునిగివున్నారు.

నేనే మొదట ప్రసంగంలోకి దిగాను:

'ఇందిరా! నువ్వు నన్ను బాగా అర్థంచేసుకోలేనందుకు విచారిస్తున్నాను. విద్యావతివైన నీవంటివాళ్లు మనోరథాన్ని చంపుకుని మూల కూర్చోవాలని ఎవ్వరూ అనరు. కాని ఎదటివ్యక్తి సంగతి బాగా అర్థంచేసుకోకుండా లొంగి


లైసెన్సు
అవసరంలేదు.




అమెరికన్ మాడల్ రివాల్వరు

మీ ప్రాణ, ధన, మానాలను రక్షించుకొనుటకు

ఆరుగుండ్లు గల ఆటోమాటిక్ రివాల్వరు డిస్కుతో 15 ఔన్సుల బరువు, 8 అం॥ పొడుగుగల ఈ పిస్టలు గొప్ప శబ్దమును, నిప్పురవలనూ వెలువరించును. నేడే ఆర్డరివ్వండి.

| | | |
|---|---|---|
| నెం. 222 | నెం. 333 | నెం. 444 |
| రు. 6/8. | రు. 7/8. | రు. 8/8. |

అదనంగా 4 డజన్ల తోటాలు రు. 4/8. తోలుపటకా పిస్టలు కేసుతో ఒక్కొక్కటి రు. 5. పిస్టలు ఆయిలు సీసా రు. 1.

విల్సన్ ట్రేడింగ్ కార్పొరేషన్,
పోస్టు బాక్సు 247, కాన్‌పూర్ (యు.పి.)

## తయారీలో వున్న తార:



పదిహేడేండ్ల వయస్సు. నీలివర్ణపు నేత్రాలతో విలసిల్లే 'సుశాన్ షా'. ఈమె యదాలాభంగా లండన్‌కు వెళ్ళేసరికి, దశ తిరిగి తారగా మారింది.

పోతే మాత్రం వెనక విచారించవలసివస్తుంది' అన్నాను. ఆమె సంగతి యేమిటని ప్రశ్నిస్తున్నట్లు చూచింది.

నేను: కూర్మారావుమీది ద్వేషబుద్ధితో నే నిలా చెప్పడంలేదు మీ అన్నయ్య చెడ్డదారిలో నడవడానికి యితడే కారణం! ఇతడ్ని గురించి పట్నంలో చెడ్డపుకారులున్నాయి. ఆతని మాయలో పడడంమాత్రం మంచిదని నే ననుకోను.

ఆమె: ఆతని ముఖం చూస్తే మనస్సు కరిగిపోతుంది. అలాంటివాడు చెడ్డవాడని నేననుకోను.

ఇంతలో మరో స్టేషను వచ్చింది. నేను పెట్టె దిగి ఇటు అటూ తిరిగేసరికి మరో సెకండ్ క్లాసు కంపార్ట్‌మెంటులో-అంటే-కూర్మారావున్న దానిలో, అతని పక్కనే సి.ఐ.డీ. భీమారావుండడం చూచాను. ఆక్షణం ప్లాట్‌ఫారమ్మీద-కూర్మారావు మాటుకేసుకు నడుస్తున్నప్పుడు కూడా యితను దూరంగా నుంచోడం నేను చూసే వున్నాను.

కూర్మారావు నిర్భయంగా వుండడమూ చూచాను.

బండి కదిలింది. నేను తొందరగా మా పెట్టెలోకి వచ్చి 'ఇందిరా! ఇందిరా! చాలా ప్రమా

దం కలగబోతున్నది. నేను చెప్పినట్లు వింటేనే ఈ ఆపద గడుస్తుంది' అన్నాను.

ఆమె ఆశ్చర్యపోయింది. నేను ఆమెచేత సూటుకేసు తాళం తీయించి, దాన్ని పరిశీలించాను. అందులో చిన్నచిన్న ప్యాకెట్లు పది వున్నాయి.

'ఇవేమిటి?' అన్నాను.

'నాకూ తెలీదు. అతను, తన పెట్టెలో జాగా చాలక యిందులో సర్దివుంటాడు' అన్నదామె.

'అవేమిటో చూపిస్తా, చూడు' అని ఒకటి విప్పేసరికి మైకంవచ్చినంత పని అయింది. అది క్లోరోఫారం! తక్కినవన్నీ కొకైను పొడలైనవంటూ చెప్తూ వాట్నన్నిటినీ జేబుల్లో కుక్కుకుని నేను లేవటరీలోకి పోయి అందులోని రంధ్రం గుండా వాట్ని జారవిడిచి, జేబులు ఖాళీచేసి వచ్చాను.

కిటికీల్లోంచి విసిరివేస్తే ఎవరన్నా అనుమానించడానికి, కనిపెట్టడానికి వీలవుతుందని అలా చెయ్యలేదు.

తరవాత బరువు తీరినట్లు నిశ్వసిస్తూ అన్నాను: 'అతనికి నీమీద యెంత ప్రేమవుందో తెలుసుకోడానికి యిదే చాలు; అతను నిన్ను మోసం చెయ్యడానికి పూనుకున్నాడు వేరే పెట్టెలో ప్రయాణం చెయ్యడానికీన్నీ యిదే కారణం, నువ్వెవరో తనకి తెలియదంటూ సి. ఐ. డీ. లకి చెప్పడానికి' అని.

'సి. ఐ. డీ. లకా?' అంది.

'అవును. వినుకున్నావు? మీ అన్నయ్యా యితనూ చేస్తూవున్న వ్యాపారం వాళ్లు పసిపట్టారు. స్టేషనులో వాళ్ళను చూసే ఆ మహానుభావుడు తన పెట్టెలోని పార్సిలున్నూ నీ పెట్టెలో సర్దివేశాడు. సి.ఐ.డీ. తన పెట్టెలో తన పక్కని కూచున్నా ధైర్యంగానే వున్నాడు' అన్నాను.

'నిజంగా, అలాంటివాడా?' అని ఆమె ఆశ్చర్యంతో అంది.

'మరి కొద్దినిమిషాల్లో నీకే తెలుస్తుంది, వాళ్లు మన పెట్టెలోకి వస్తేమాత్రం-అతనితో ఏమీ పరిచయం లేదంటూ నిర్మొగమాటంగా చెప్పెయ్యి. పెట్టె చూపమంటే చూపు. నేనూ ఏమీ ఎరగనట్లు పేపరు చదువుతూ కూచుంటాను' అన్నాను.

'తప్పకుండా అలాగే చేస్తాను' అంది ఆమె విప్పారిన ముఖంతో.

తిరువళ్లూరు స్టేషను వచ్చింది. ఇద్దరు సి. ఐ. డీ లు కూర్మారావుని వెంటబెట్టుకుని మా పెట్టెలో ఎక్కారు.

ఒకడు—ఆ అమ్మాయి!

రెండవ—'అమ్మా! ఈయన్ని మీ రెరుగుదురా?' అని ఇందిరని అడిగాడు.

ఇందిర—మనుష్యుల్ని చాలామందిని చూడడం సంభవం! ఈయనతో పరిచయంలేదు నాకు.

మొదటి—మీ రిద్దరూ కలిసి ప్రయాణం చేస్తున్నట్లున్నదే!

ఇందిర—మేం వేరేవేరే పెట్టెల్లో వుంటే కలిసి ప్రయాణం చెయ్యడ మెలా అవుతుంది?

రెండవ—ఈయన మీ పెట్టె సర్దివుండవచ్చని నా అనుమానం. దయచేసి దాన్ని తెరవగలరా?

ఇందిర—'నా అభ్యంతరం లేదు. మీరే వెతికి చూడండి' అంటూ తాళం తీసింది. వారు పరిశోధించి నిష్ఫలులై తెల్ల మొగాలు వేశారు.

మొదటి—అయితే, వీడే ఏదో మోసం చేసి వుండాలి! ఆవడిలో ఇతని తోడిదొంగ వున్నాడు. అతన్ని పట్టుకుంటే తెలియాలి.

తర్వాత వాళ్ళు కూర్మారావుతో కూడా నిష్క్రమించారు. ఇందిర అతనివేపన్నా చూడలేదు.

రైలు కదిలింది.

'నా తప్పు క్షమించాలి. మా అన్నయ్య ఏమో గొప్పగా వర్ణిస్తూ చెప్తే నిజమే అనుకుని యీ నీచుణ్ణి గౌరవించాలని అనుకున్నాను. ఈ రోజు మీరు రాకపోతే నా జీవితమే కాకుండా మా కుటుంబం పూర్తిగా నాశనమై వుండేది!' అంది ఆమె వినయపూర్వకంగా.

నేను: వీడు ఎత్తిన ఎత్తు నీకు బాగా తెలియలేదు. మీ నాన్నగారిమీద వీడికి కోపం, అతను వీడి ఆటలు సాగనియ్యడంటూ. ఈవిధంగా నిన్ను మోసంచేసి, తప్పు మీమీద తోసి, అందుమూలాన అతనికి బాధ కలిగిద్దామని కోరిక. ఈతనికి హృదయమే లేదు. ప్రేమ అనేది ఎక్కడుంటుంది!

ఆమె: నా ప్రవర్తనకూ, తొందరపాటుకూ చాలా సిగ్గుపడుతున్నాను. నిజమైన ప్రేమ యెవ్వరికున్నదీ తెలుస్తూనే వుంది. మీరు చూపిన ఈ అభిమానానికి యావజ్జీవమూ కృతజ్ఞురాలిని.

నేను: ఇందిరా! అంతేసి మాటలెందుకూ? నాకు ఉచితమైనట్లు ప్రవర్తించాను. దీనికి యింత కృతజ్ఞత అనవసరం!

ANANDAVANI is printed by V. AZIZULLA at Deccan Times Press Madras.
and published by V. KALIDAS, at 12 Thambu Chetty Street, Madras.
Editor: V. KALIDAS, Associate Editors: Andra Seshagiri Rao B.A., Mudda Viswanadham.